

## జిల్లా ఎస్సీసెల్ వైస్ చైర్మన్ గా రెడ్డిగాని రాజు నియామకం

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని ప్రజా భవన్ లో జరిగిన కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొరివి అరుణ్ కుమార్ అధ్యక్షతన జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా రెడ్డి గాని రాజు నియమిస్తూ మానకొండూరు శాసనసభ్యులు టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఆర్డర్ కాపీని అందించడం జరిగింది. మిగతా 2 లో

ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

బుధవారం 16 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:17

# వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ గోశాలలో కోడెల పంపిణీ

## - ముఖ్యఅతిధిగా హాజరు ఐన ప్రభుత్వ విప్



**వేములవాడ,సెప్టెంబర్,15:ప్రజాజ్యోతి.**

ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఈవో రమాదేవి,మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రోశీడి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ పలువురు కౌన్సిలర్లు ఆలయ అధికారులు..

వేములవాడ రాజన్న ఆలయం నుంచి రాజన్న ప్రసాదంగా సన్న, చిన్నకారు రైతులకు కోడెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాం.. మిగతా 2 లో

# మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం



**చిగురుమామిడి/సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి,**

చిగురుమామిడి మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ కుటుంబాన్ని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పరామర్శించారు. రవీందర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, వ్యక్తం చేశారు.ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రవీందర్ కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రవీందర్ మృతి కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా కాంగ్రెస్ పార్టీకి, చిగురుమామిడి ప్రాంత ప్రజలకు తీరని లోటని అన్నారు. మిగతా 2 లో

# వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ గోశాలలో కోడెల పంపిణీ

మొదటిపేజీ తరువాయి

**నేడు 500 కోడెలను రైతులకు పంపిణీ చేస్తున్నాం.**

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు, సన్న, చిన్నకారు రైతులను ఎంపిక చేసి కోడెలను అందిస్తున్నాం..గతంలో కోడెలను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వడం వల్ల ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నిజమైన రైతులకు రాజన్న ప్రసాదంగా అందిస్తున్నాం..

రైతులు కోడెలను రాజన్న ప్రసాదంగా భావించి సొంతింటి బిడ్డల్లా సంరక్షించాలి.

కోడెలను రైతుల పేరుతో తీసుకుని అక్రమంగా తరలిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం...

కోడెల ఆరోగ్య పరిరక్షణ కోసం దేవస్థానం పరిధిలోనే ప్రత్యేక వెటర్నరీ డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.

వారం నుంచి పది రోజుల్లో వైద్యుడిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

అనారోగ్యానికి గురైన కోడెలను ఇతర వాటి నుంచి వేరు చేసి చికిత్స అందించేందుకు ఒక ఎకరం స్థలాన్ని జిల్లా కలెక్టర్ కేటాయించారు..

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కోడెలకు టీకాలు, వైద్యం, నాణ్యమైన పోషకాహారం, దాణా అందిస్తున్నాం..

పలు మరవని చిన్న కోడెలను మొక్కుగా సమర్పించవద్దు.

ఆరోగ్యంగా, ఎదిగిన కోడెలను మాత్రమే స్వామివారికి సమర్పించాలి.

దూర ప్రాంతాల నుంచి చిన్న కోడెలను వాహనాల్లో తీసుకురావడం వల్ల ఒత్తిడి, అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి..

జెర్సీ కోడెలకు స్థానిక వాతావరణం అనుకూలించకపోవడంతో సమస్యలు వస్తున్నాయి.

వీలైనంత వరకు దేశీ జాతి, ఆరోగ్యకరమైన కోడెలను సమర్పించాలని భక్తులను కోరుతున్నాం..

రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం, వసతులు, మొక్కుబడులకు సంబంధించిన ఏర్పాట్లు మెరుగుపరుస్తున్నాం.

శ్రావణ మాసంలోని ఒక సోమవారం 13 వేలకుపైగా కోడె మొక్కు టికెట్లు విక్రయమయ్యాయి.

మొక్కుబడి టికెట్ల ద్వారా రూ.54 లక్షల ఆదాయం వచ్చింది.

వేములవాడలో 45 ఎకరాల్లో అధునాతన గోశాల ఏర్పాటు చేసేందుకు స్థలం గుర్తించాం. గోశాల ఏర్పాటును త్వరితగతిన ముందుకు తీసుకెళ్తాం.



రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.250 కోట్లకు పైగా నిధులతో పనులు కొనసాగుతున్నాయి.

ఆలయ అభివృద్ధితో పాటు భక్తుల సౌకర్యాలు, కోడెల సంరక్షణ, వైద్య సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నాం..

భక్తుల విశ్వాసానికి, మనోభావాలకు అనుగుణంగా రాజన్న ఆలయ ప్రాశస్త్యాన్ని మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది..

రాజన్న ఆశీస్సులతో రైతులు ఆర్థికంగా ఎదగాలి..

# జిల్లా ఎస్సీసెల్ వైస్ చైర్మన్ గా రెడ్డిగాని రాజు నియామకం

మొదటిపేజీ తరువాయి



ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీనుల కోసం మహిళల కోసం పేదవార్గాలని ఉన్నత వర్గాలుగా తీర్చిదిద్దడం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని.రాష్ట్రములో రెండవసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త ముందుండి కష్టపడాలని సూచించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులు బండారి రమేష్ సింగిల్ విండో చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, అలవాల కోటి,పసుల వెంకన్న,సర్పంచులు గంకిడి లక్ష్మారెడ్డి నీలం చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,బొడ్డు సునీల్,రవీందర్ రెడ్డి,ముస్కు ఉపేందర్ రెడ్డి కనుకం అశోక్,మాతంగి అనిల్,ఆత్మ కమిటీ చైర్మన్ చిన్నబోయిన రవి,కనకం విద్యాసాగర్,మేడి అంజయ్య,మామిడి అనిల్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డిగాని రాజు మాట్లాడుతూ కరీంనగర్ డీసీసీ ఎస్సీసెల్ వైస్ చేర్మన్ గా నియమించుటకు సహకరించిన గౌరవనీయ మానకొండూరు శాసనసభ్యులు టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొరివి అరుణ్ కుమార్ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ సముద్రాల లక్ష్మణ్, సింగిల్ విండో చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ నాపై ఉంచిన మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా బాధ్యత మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి

ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు.రవీందర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు అందే సురేష్, సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మర్కా రాజ్ కుమార్, డీసీసీ కార్యదర్శి సాంబారీ బాబు, మాజీ డీసీసీ అధికార ప్రతినిధి అయిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు వంగర మల్లేశం, సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్, చింతపూల నరేందర్,గోగూరు లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుదరి వేణు, కూనచుల మహేందర్,బోయిని వంశీ,చెల్పూరీ విష్ణుమ చారి,తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వినాయక పూజ

## - కుటుంబ సమేతంగా పాల్గొన్న చైర్మన్ పుల్కం రాజు,కౌన్సిలర్లు

**వేములవాడ, సెప్టెంబర్,15:ప్రజాజ్యోతి.**





వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ వేములవాడ పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, చేపట్టే ప్రతి పనిలో విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని ప్రార్థించినట్లు తెలిపారు. పాడిపంటలు సకాలంలో పండి రైతులకు, ప్రజలకు లాభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని చైర్మన్ పుల్కం రాజు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, కొండ రాజశేఖర్, తోట రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ సుకుమార్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోచెట్టిపల్లిలో శ్రీ గణేష్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్య వర్గం ఏకగ్రీవ ఎన్నిక

**వేములవాడ,సెప్టెంబర్,15:ప్రజాజ్యోతి.**



పోచెట్టిపల్లి: శ్రీ గణేష్ వెల్ఫేర్ అసోసియేషన్ (మున్నూరు కాపు యువత) నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధి, యువత సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టే లక్ష్యంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు సభ్యులు తెలిపారు.నూతన అధ్యక్షుడిగా గోపు రమేష్, ఉపాధ్యక్షుడిగా సుంక మధు, ప్రధాన కార్యదర్శిగా గోపు మధు, కోశాధికారిగా సాగర్ల నరేష్, కార్యదర్శిగా అయిల్ల శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే సలహాదారులుగా సాగర్ల సతీశ్, గోపు విజయ్ కుమార్లను నియమించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు. సంఘం ఐక్యతను కాపాడుతూ యువతను చైతన్యపరిచి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**చొప్పదండి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**



చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన నాగరాజు(33)అనే వ్యక్తి సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపారు. తన కుమారుడు నాగరాజు కారు డ్రైవర్ గా పనిచేస్తుంటాడని, 2016లో తన భార్యతో విడాకులు కావడం, రెండో వివాహం చేసుకున్న విడాకులు కావడం తో మద్యానికి బానిస అయ్యాడని మృతుని తండ్రి గంగయ్య ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి ఆశయాలు కొనసాగించాలి

## - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య

**ఇల్లంతకుంటసెప్టెంబర్15(ప్రజా జ్యోతి)**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో మంగళవారం రోజు కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి స్మారక స్థూపానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ ముస్లిం మధ్య జరిగింది కాదని నిజాం సైనిక తొత్తులైన పెత్తందారులకు తెలంగాణ ప్రజలకు మధ్య జరిగిన పోరాటమని అదేవిధంగా నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నిర్మాణంలో ఒక్కరైన బద్దం ఎల్లారెడ్డి ప్రజల్ని ఎంతో చైతన్యం చేసి ఎన్నో రోజులు జైలు జీవితం గడిపారని ఈ ప్రాంత ప్రజలను కాకుండా తెలంగాణ ఆంధ్రప్రదేశ్లో ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు శ్రావణపల్లి రాములు, ప్రభాకర్ వార్డు సభ్యులు లింగంపల్లి అనిల్ కుమార్ ,పసుల నరేష్, బట్టు అనిల్, బంగారి రమేష్, శ్రావణపల్లి జాన్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి అందరూ సహకరించాలి

## - పెద్దపల్లి పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతాం

## - రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

## - ప్రభుత్వ ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:**



పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రధాన రహదారి విస్తరణ, సుందరీకరణ పనులకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కోరారు. మంగళవారం జెండా చౌరస్తా నుంచి మసీదు చౌరస్తా వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు.

### అండర్గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

రోడ్డు నిర్మాణంతో పాటు ఇరువైపులా అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నామని విజయరమణ రావు తెలిపారు. బుధవారం నుంచి డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని, వినాయక నిమజ్జనం లోపు పనుల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.

### ప్రజల అభిప్రాయం మేరకే 55 అడుగులకు విస్తరణ

రోడ్డు 80 అడుగుల వెడల్పు ఉండాల్సి ఉన్నప్పటికీ ప్రజలు, వ్యాపారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని 55 అడుగులకు పరిమితం చేశామని ఎమ్మెల్యే తెలిపారు. నూతనంగా నిర్మించే రహదారి పెద్దపల్లి పట్టణానికి తలమానికంగా నిలుస్తుందని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల నుంచి జెండా చౌరస్తాకు షాపింగ్ కోసం వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొంటూ, రోడ్డు విస్తరణ పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా పాఠశాల పనులు వేగవంతం చేయాలి

## - సుల్తానాబాద్‌లో అదనపు తరగతి గదులు రెండు నెలల్లో అందుబాటులోకి తేవాలి

## - ఎస్ఐఆర్ ప్రక్రియను మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలి

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**సుల్తానాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్‌పల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను, సుల్తానాబాద్‌లో నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదుల పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ ఐదో వార్డులోని శ్రీ వాణి డిగ్రీ, పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు.ర్యాకల్ దేవ్‌పల్లిలో పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్.. నిర్ణీత కాలపరిమితికి అనుగుణంగా పనులు పూర్తి చేసేందుకు ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయడంతో పాటు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

### రెండు నెలల్లో పూర్తి చేయాలి

సుల్తానాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను రెండు నెలల్లోగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు సకాలంలో అందేలా పనులను వేగవంతం చేయాలని, నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు.

### ఎస్ఐఆర్ ప్రక్రియపై కలెక్టర్ ఆరా

సుల్తానాబాద్ ఐదో వార్డులోని శ్రీ వాణి డిగ్రీ, పీజీ కళాశాలలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఎస్ఐఆర్ విచారణను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఓటర్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, తహసీల్దార్లు యాకన్న, బషీరోద్దీన్, డిప్యూటీ ఈఈలు బాబు రెడ్డి, మారుతి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పీజీ సీటు రాలేదనే మనోవేదనతో వైద్యుడి ఆత్మహత్య



**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**
పీజీ సీటు లభించలేదనే మనోవేదనతో ఓ ఎంబీబీఎస్ వైద్యుడు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. న్యూ సరస్వతినగర్, తిగలగుట్టపల్లి ప్రాంతానికి చెందిన పసుల గౌతమ్ (39) ఎంబీబీఎస్ పూర్తి చేసి గత నాలుగేళ్లుగా ధర్మారం మండలం నందిమేడారం, చొప్పదండి మండలం కటికనపల్లి పీహెచ్‌సీల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన వైద్యుడిగా విధులు నిర్వహించాడు. నెల రోజుల క్రితం ఉద్యోగానికి రాజీనామా చేసి ఇంటి వద్ద ఉంటున్నాడు. గతంలో రెండుసార్లు పీజీ ప్రవేశ పరీక్ష రాసినా మెరిట్ మార్కులు రాకపోవడంతో సీటు లభించలేదు. దీంతో కొంతకాలంగా తీవ్ర మనోవేదనకు గురవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం రాత్రి తల్లిదండ్రులతో మాట్లాడిన అనంతరం గౌతమ్ తన గదిలోకి వెళ్లి నిద్రించాడు. తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో తల్లి లేచి చూడగా గదిలో గౌతమ్ ఆత్మహత్య చేసుకున్న స్థితిలో కనిపించాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి పసుల రాజమొగిలి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన కుమారుడి మృతిపై ఎవరిపైనా అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. గౌతమ్ తండ్రి ఇరిగేషన్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందగా, అన్న బ్యాంక్ మేనేజర్‌గా, చెల్లెలు జగిత్యాలలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్‌రెడ్డి తెలిపారు.



# తొమ్మిది రోజులపాటు అన్నప్రసాద వితరణ తొలి రోజు కార్యక్రమం ప్రారంభం


**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:**
గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పెద్దపల్లి గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొమ్మిది రోజుల అన్నప్రసాద వితరణ కార్యక్రమం మంగళవారం జెండా చౌరస్తా వద్ద ప్రారంభ మైంది. తొలి రోజు నిరుపేదలు, బాటసారులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాసనగొట్టు వినయ్ మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు అన్నప్రసాద వితరణ కొనసాగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి రావికంటి రాజు, ఉపాధ్యక్షులు చిట్టిమల్ల రవిప్రసాద్, కోశాధికారి కటకం సత్య నారాయణ, సంయుక్త కార్యదర్శులు బొల్లం ఆంజనేయులు, నాగమల్ల శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, సభ్యులు గుండ నాగరాజు, కముటాల గురుచరణం, దాతలు తదితరులు పాల్గొన్నారు.

# 1980 ఎ.ఐ ఫోటో ట్రెండ్ పేరుతో సైబర్ మోసాలు

## - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - థర్డ్ పార్టీ లింకులు, ఎపికె, ఫైల్లు డౌన్లోడ్ చేయొద్దు ఎస్సై బి రామ్మోహన్

**కోనరావుపేట, సెప్టెంబర్.14 (ప్రజా జ్యోతి)**



సోషల్ మీడియాలో ప్రస్తుతం హల్ చల్ చేస్తున్న 1980 రెట్రో ఎ.ఐ ఫోటో ట్రెండ్ వెనుక సైబర్ నేరగాళ్లు మాటు వేశారని పోలీసులు హెచ్చరిస్తున్నారు. తమ ఫోటోలను 1980 నాటి రెట్రో లుక్ లోకి మార్చుకుని సోషల్ మీడియాలో షేర్ చేసుకోవడం ప్రస్తుతం యువతలో ఫ్యాషన్ గా మారింది. ఈ క్రేజ్ ను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ కేటుగాళ్లు ప్రజల వ్యక్తిగత, బ్యాంకు వివరాలను దోచుకుంటున్నారు.

### మోసం ఎలా చేస్తున్నారు?

సైబర్ నేరగాళ్లు మొదట మీకు అందమైన 1980 స్టైల్ ఫోటోలు తయారు చేసి ఇస్తామంటూ వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్ స్టాగ్రామ్ ద్వారా లింకులు పంపిస్తున్నారు. ఆ లింక్ క్లిక్ చేయగానే ఒక ఏపీకే ఫైల్ డౌన్లోడ్ అవుతుంది. దాన్ని ఇన్ స్టాల్ చేయమని, ఆ తర్వాత మీ ఫోటో అప్లోడ్ చేయమని కోరుతారు. ఈ క్రమంలోనే మీ ఫోన్ లోని ఓటీపీలు, బ్యాంకింగ్ యాప్ ల వివరాలు, కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి చేతిలోకి వెళ్లిపోతుంది. అంతేకాకుండా మీ పేరు మీద లోన్లు తీసుకోవడం, బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు మాయం చేయడం వంటి మోసాలకు పాల్పడుతున్నారు.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

తెలియని లింకులపై క్లిక్ చేయవద్దని అలాగే ఎపికె ఫైళ్లను,డౌన్లోడ్ చేసి ఇన్ స్టాల్ చేయరాదని బ్యాంకు ఓటిపి, పిన్,నంబర్ ఎవరికీ తెలుపవద్దని అధికారిక యాప్ లను మాత్రమే వాడాలని ఎస్ఐ సూచించారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

## - అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

## - సెప్టెంబర్ 17న నిర్వహించనున్న వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ -15 ప్రజా జ్యోతి;**

జిల్లాలో సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ఘనంగా, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, ప్రోటోకాల్ ప్రకారం ఘనంగా నిర్వహించాలని తెలిపారు. వేడుకలకు సంబంధించి శాఖల వారీగా అప్పగించిన బాధ్యతలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.వేడుకలు నిర్వహించే ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వేదిక, డయాస్, సీటింగ్, బ్యారికేడింగ్, విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు, ఆహ్వానితులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.వేడుకల ప్రాంగణంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, అత్యవసర సేవలకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వైద్య బృందాలను అందుబాటులో ఉంచడంతో పాటు అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ప్రోటోకాల్ ప్రకారం సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులకు సకాలంలో అందించాలని అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత శాఖలు సిద్ధంగా



ఉంచాలని తెలిపారు. ముఖ్య అతిథి ప్రసంగానికి అవసరమైన ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను సకాలంలో అందించాలని అన్నారు.వేడుకల సందర్భంగా శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బందోబస్తు తదితర ఏర్పాట్లను పోలీస్ శాఖ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి**

ఎల్లారెడ్డిపేట మండలంలోని ఎంపీపీఎస్ దుమాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బావికాడి రామచంద్రం మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సందర్భంగా దుమాల గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించడం జరిగింది... గ్రామ సర్పంచ్ సోమారపు శరవింద్ మాట్లాడుతూ మన పాఠశాలను మండల మరియు జిల్లా స్థాయిలో నిలిపినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ను అభినందించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిని చూసి నాకు అవార్డు రావడం జరిగింది పాఠశాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాము సత్కరించిన గ్రామ సర్పంచ్ , పాలక వర్గం మరియు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం విశాల్, వార్డ్ సభ్యులు అంకం శ్రీను, రేండ్ల రవి., గ్రామ పెద్దలు కదిరె వెంకటస్వామి., పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా బాలాజీ రావు

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రక్షణ సేన రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు నియమితులయ్యారు. తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా వివిధ విభాగాలకు రాష్ట్ర అధ్యక్షులను నియమించారు. ఇందులో బాలాజీ రావుకు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. బాలాజీ రావు గతంలో ప్రజాప్రతినిధిగా పలు బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేనలో చేరినప్పటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తున్న నేపథ్యంలో ఆయనకు రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. నియామకంతో సుల్తానాబాద్ ప్రాంతానికి రాష్ట్రస్థాయి పదవి దక్కినట్లయింది. బాలాజీ రావు నియామకంపై సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కల్వకుంట్ల కవితకు బాలాజీ రావు కృతజ్ఞతలు తెలిపారు.



## థర్డ్ పార్టీ లింకులను ఓపెన్ చేయొద్దు

### ఎస్సై బి రామ్మోహన్

ప్రజలు తెలియని థర్డ్ పార్టీ లింకులు, ఏపీకే ,ఫైల్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని మీకు తెలిసిన ప్లే స్టోర్ లోని అధికారిక యాప్ లను మాత్రమే వాడండి. కొత్త ఫోటోలు వస్తున్నాయని ఆనందంలో మీ వ్యక్తిగత సమాచారాన్ని పోగొట్టుకోవద్దని తెలిపారు. అలాగే ఎరువులు బుక్ చేస్తామని ప్రభుత్వ పథకాలు వచ్చాయని వచ్చే ఫోన్ కాల్స్ ను నమ్మి ఓటిపి,లు ఆధార్ వివరాలు తెలుపరాదని ఉన్నారు. ఫైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు.




## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు సెప్టెంబర్ 18న శిబిరం

### - జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద



**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ఈనెల 18న ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని అమర్‌నగర్ సిరి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9.30 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన ప్రత్యేక అవసరాల విద్యార్థులు తమ తల్లిదండ్రులు లేదా సహాయకులతో కలిసి శిబిరానికి హాజరై సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.శిబిరానికి హాజరయ్యే విద్యార్థులు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన వికలాంగత ధ్రువపత్రం, ఆధార్ కార్డు తీసుకురావాలని తెలిపారు. ధ్రువపత్రంలో 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత నమోదు అయి ఉండాలని పేర్కొన్నారు.వికలాంగత ధ్రువపత్రం లేని విద్యార్థులు ప్రభుత్వ వైద్యుడు జారీ చేసిన ధ్రువపత్రాన్ని సంబంధిత ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి ధ్రువీకరించి తీసుకురావచ్చని తెలిపారు. ఆదాయ ధ్రువపత్రం, రేషన్ కార్డు కూడా తీసుకురావాలని సూచించారు. రేషన్ కార్డులో ఆదాయ వివరాలు నమోదై ఉంటే ప్రత్యేక ఆదాయ ధ్రువపత్రం అవసరం లేదని స్పష్టం చేశారు.

## బావుసాయిపేట రైతులకు అండగా ఫిరోజ్ పాషా

### - ఐకేపీ సెంటర్‌కు 5 ఎకరాల స్థలం కోసం ప్రభుత్వ విప్‌కు వినతి

**కొనరావుపేట, సెప్టెంబర్.15(ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామ రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం కొనుగోలు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో ప్రతి సీజన్లో రైతులు తమ వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రంలో పోసుకునేందుకు అనువైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ధాన్యం నిలువకు స్థలం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యను రైతుల పక్షాన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,ను కలిసి వినతిపత్రం సమర్పించారు.బావుసాయిపేట గ్రామ రైతుల ఇబ్బందులను వివరించి, ఐకేపీ సెంటర్ ఏర్పాటుకు సుమారు 5 ఎకరాల భూమిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.రైతుల సమస్యను సానుకూలంగా పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సంబంధిత అంశంపై అధికారులతో మాట్లాడి ఐకేపీ సెంటర్‌కు అవసరమైన స్థలం మంజూరయ్యేలా తన వంతు కృషి చేస్తామని తెలిపారు.రైతుల సమస్యను సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్ కు షేక్ ఫిరోజ్ పాషా కృతజ్ఞతలు తెలిపారు. ఐకేపీ సెంటర్‌కు అనువైన స్థలం అందుబాటులోకి వస్తే బావుసాయిపేట రైతుల ధాన్యం కొనుగోలు సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా



తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు.రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, బావుసాయిపేట రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని షేక్ ఫిరోజ్ పాషా తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖను సన్మానించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో ని ప్రజాభవన్ లో సోమవారం మహాత్మా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి అంకుస్, ఉపాధ్యక్షుడు అడిచర్ల మల్లేశం ప్రధాన కార్యదర్శి కన్నం రాజయ్య ను ఎమ్మెల్యే సత్యనారాయణ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి, మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, ఉపసర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి,వార్డు మెంబర్ కనకమల్లు,బైరి చంద్రమౌళి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కవ్వంపెల్లి సంపత్, బీసీ సెల్ అధ్యక్షుడు చిల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## టౌన్ ఏసీపీ కార్యాలయంలో డీఐజీ ఆకస్మిక తనిఖీలు

### కేసుల దర్యాప్తులో జాప్యం వద్దు.. డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశం





**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

వార్షిక తనిఖీల్లో భాగంగా కరీంనగర్ టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని రాజన్న జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్‌తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. కార్యాలయానికి చేరుకున్న ఉన్నతాధికారులకు పోలీస్ అధికారులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేయగా, అనంతరం గౌరవ వందనం స్వీకరించారు.తనిఖీల్లో భాగంగా నేరాల రికార్డులు,పెండింగ్ కేసులు,సీసీటీఎన్ఎస్ నిర్వహణ, శాంతిభద్రతల పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు.పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని,ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రానున్న గణేష్ చతుర్థి వేడుకలు ప్రశాంతంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ సి. హెచ్. వెంకటస్వామి,టౌన్ ఇన్‌స్పెక్టర్లు రామచందర్ రావు,తిరుమల్,పుల్లయ్యతో పాటు డివిజన్ పరిధిలోని ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థి ఎంపిక

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న అప్పన్నపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఖేలో ఇండియా సెలక్షన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచిన రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి సూఫియాన్ రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 16న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఆయన పాల్గొననున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీంఖాన్ అభినందనలు తెలిపారు.




# బదనకల్ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా హిందీ దివస్

**ముస్తాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండలం బదనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ భాష ప్రాముఖ్యత, నేటి సమాజంలో హిందీ భాషను నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. వివిధ భాషలను నేర్చుకోవడం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానం, భాషా నైపుణ్యాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అదేవిధంగా రంగినేని మోహన్‌రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కథల పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన ఆరో తరగతి విద్యార్థిని ఆయాతి, పదో తరగతి విద్యార్థిని హృతిక ప్రియదర్శినిలను అభినందించారు.
కథల పోటీలో పాల్గొన్న ఉపాధ్యాయులు తెజావత్ రాములు గారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, బదనకల్ సర్పంచ్ చిగురు నరేష్ ఘనంగా సన్మానించారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను, సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులందరూ పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# సాఫ్ట్ బాల్ పోటీల్లో మెరిసిన శాత్రాజుపల్లి విద్యార్థులు

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సత్కారం

**వేములవాడ,సెప్టెంబర్,15:ప్రజాజ్యోతి.**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సాఫ్ట్ బాల్ క్రీడలో విశేష ప్రతిభ కనబరిచారు. సబ్ జూనియర్స్ బాలుర విభాగంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆరుగురు విద్యార్థులు రాచర్ల వేణు, మొగిలి విష్ణు, గుడిసె ప్రవచన్, జిల్ల శివకుమార్, గుంటి మని చరణ్, రెండుమిద్దెల శ్రీ హర్ష ఇటీవల జరిగిన పోటీలలో పాల్గొని తమ పాఠశాల పేరును నిలబెట్టారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లోని తిలక్ స్టేడియంలో ఈ నెల 11 నుండి 13 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొని అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి తిరిగొచ్చారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను, వారిని ఎంతగానో ప్రోత్సహించి తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుడు లింగంపెల్లి రవిని శాత్రాజుపల్లి జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు.



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

## విద్యార్థుల భవిష్యత్‌కు దిక్సూచి ఉపాధ్యాయులే

### - తహసీల్దార్ శ్రీనివాస్

**ధర్మారం,సెప్టెంబర్15(ప్రజా జ్యోతి న్యూస్):**

ఉపాధ్యాయ వృత్తి ఎంతో మహోన్నతమైనదని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని ధర్మారం తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. ధర్మారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జక్కనపల్లిలోని సంస్కృతి బాంకెట్ హాల్‌లో మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సుమలత హాజరుకాగా, మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అవార్డులు అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ధర్మారం మండలం పెద్దపల్లి జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలవడం, మండలంలోని 12 పాఠశాలలు ఎఫ్ ఎల్ ఎన్ ఛాంపియన్లుగా ఎంపిక



కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేస్తున్న మండల విద్యాధికారి పోతు ప్రభాకర్‌తో పాటు ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమానికి కందుకూరి భాస్కర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది,సిఆర్పి లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప ఆలయ ఆవరణలో మద్యం,ధూమపానం నిషేధం

**ధర్మారం,సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్):**



ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని బీరప్ప ఆలయ ఆవరణలో ఎవరూ మద్యపానం,ధూమపానం చేయరాదని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,కురుమ కులస్తులు కోరారు. ఆలయ పవిత్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. సోమవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో కొత్తూరు బీరప్ప యూత్ సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం సహకారంతో ఆలయ ఆవరణలో హెచ్చరిక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఆలయ పరిసర ప్రాంతం మొత్తం సీసీ కెమెరాల నిఘాలో ఉందని, నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీరప్ప ఆలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా ఉన్నందున దాని పవిత్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాంపెల్లి పోచయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య ఆంజనేయులు, బీరప్ప యూత్ సభ్యులు, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అదృష్టంగా భావిస్తున్నాం కొనరావుపేటకు పబ్లిక్ స్కూల్ తెచ్చిన ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం

**కోనరావుపేట, సెప్టెంబర్, 15(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండల కేంద్రానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయించిన ప్రభుత్వ విఫ్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ స్కూల్ మారుమూల మండలం అయిన కోనరావుపేట మండలానికి మంజూరు చేయించడం మా అదృష్టం గా భావిస్తున్నామని,నాడు కోనరావుపేట మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ తెచ్చింది, నేడు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు ఇచ్చింది ఆది శ్రీనివాస్ అని కోనరావుపేట మండల ప్రజల తరుపున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ కు వేములవాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకలు,సర్పంచ్ లు,పార్టీ గ్రామశాఖ అధ్యక్షులతో కలిసి ఆది శ్రీనివాస్ కు శాలువ కప్పి సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.కోనరావుపేట మండల కేంద్ర ఉపసర్పంచ్ జింక రేవతి కరుణాకర్, నిజామాబాదు చందనగర్ కి చెందిన 50 మంది నాయకులు సత్యం ఆధ్వర్యంలో ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆది శ్రీనివాస్ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు శాలువాలతో సన్మానించి, గ్రామాల్లోని ప్రజాప్రతి నిధులను, నాయకులను, కార్య



కర్తలను సమన్వయం చేస్తూ పార్టీ భలోపేతం చేయాలని సూచించరూ..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్,షేక్ ఫిరోజ్ ఫాష,గొట్టే రుక్మిణి, నరేష్ నాయక్,తాళ్లపల్లి ప్రభాకర్, కచ్చకాయల బాలరాజు, రాస రవీందర్,బండ నర్సయ్య,బొర్ర రవీందర్, బోయిని దేవరాజ్,పోకల అశోక్,అవదుత శ్రీధర్,నాలుక సత్యం, చందనగిరి గోపాల్ వివిధ గ్రామాల సర్పంచ్ లు,గ్రామశాఖ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవంబర్ నెలాఖరులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## - పాఠశాలల మరమ్మతులు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ పనులకు ప్రాధాన్యం

## - పంచాయతీరాజ్ పనుల పురోగతిపై సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:**



పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో కొనసాగుతున్న, పూర్తికావాల్సిన, ప్రతిపాదిత అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల మరమ్మతులు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యత ఇచ్చి వేగంగా పూర్తి చేయాలని సూచించారు.నాణ్యత విషయంలో రాజీ వద్దు పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాల్సిన పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనల ప్రకారం పనులు చేపట్టి నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని స్పష్టం చేశారు.సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డీఈలు, ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిపేట మండలంలో ఎక్సైజ్ దాడులు

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని ఆల్మాస్‌పూర్ తండా, గుంటపల్లి చెరువు తండా, కిస్తునాయక్ తండా, అక్కపల్లి తండాల్లో మంగళవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఆల్మాస్‌పూర్ తండాలో రెండు అక్రమ గుడుంబా కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. వారి నుంచి 6 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు.అలాగే 100 లీటర్ల బెల్లం పులుపు (ఖీజీ వాష్)ను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ విజేందర్ రెండ్ల, హెడ్ కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కరుణాకర్, వర్మ, ప్రేమలత పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం సందర్భంగా మండలంలో డీజే లు నిషేధం

## - మండల ప్రజలు వినాయక నిమజ్జనాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి..

## - ముత్తారం ఎస్సై రవికుమార్..

**ముత్తారం సెప్టెంబర్,15 (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ముత్తారం పోలీస్ ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో మండల డీజే నిర్వాహకులతో వినాయక నిమజ్జనాలకు డీజేలు వాడ రాదని ముందస్తు సూచనలు చేశారు.ఇందులో భాగంగా ముత్తారం మండల పరిధిలోని డీజే నిర్వాహకులను బైండోవర్ చేసి, గణేష్ నిమజ్జన ఊరేగింపుల సమయంలో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని, పోలీసుల సూచనలు మరియు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని డీజే నిర్వాహకులకు తెలియజేశారు. ప్రజలు, గణేష్ మండప నిర్వాహకులు మరియు యువకులు పోలీస్ శాఖకు సహకరించి, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను తగు జాగ్రత్తలతో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన మరియు సురక్షితమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని తెలిపారు..




# అక్క పెల్లి పాఠశాలలో టై బెల్ట్ ప్రధానం

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్క పెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అక్క పెల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి మాదాసు స్రవంతి బాబు మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పదిర గ్రామానికి చెందిన కుంబాల మల్లారెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ అక్కపెల్లి గ్రామ పాఠశాలను సందర్శించడం జరిగింది .ఈ సందర్భంగా పాఠశాలలోని దాదాపు 120 మంది విద్యార్థులకు టై మరియు బెల్టులను ఉచితంగా అందించారు .ఈ సందర్భంగా అక్క పెల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి మాదాసు స్రవంతి బాబు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం కుంభాల మల్లారెడ్డి ని అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మందాటి బాబు వార్డు సభ్యులు: మందాటి బాల మల్లేష్ పేరెంట్స్: బోనాల మహేందర్, బోనాల శ్రీధర్, ముక్క బాలరాజు, ముక్క మధుకర్ మొదలైన వారు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనంలో నిబంధనలు పాటించాలి

## - డీజే నిర్వాహకులకు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి కౌన్సిలింగ్

**వీణవంక, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)**

గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి సూచించారు.నిమజ్జనం సందర్భంగా డీజే నిర్వాహకులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించి, శబ్ద పరిమితులు, సమయపాలనతో పాటు ఇతర నిబంధనలను వివరించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి మినహాయింపు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు. ప్రజలు, యువత బాధ్యతగా వ్యవహరించి గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించాలని ఆయన కోరారు.




# ఎల్లారెడ్డిపేట గ్రామీణ బ్యాంకులు మహిళా సంఘాలలో మోసాలు..

## బిజెపి మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆరోపణ

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం రోజు విలేకరుల సమావేశంలోమహిళా స్వయం సహకార సమృద్ధి లోను(శ్రీశ్ఖిఅ ) లలో చార్జీల(జ+ఖీవీఖ)పేరిట తెలంగాణ గ్రామీణ బ్యాంకు ¯ౖా మోసాలు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఎల్లారెడ్డిపేట మండలంలోని చాలా గ్రామాలలో మహిళా స్వయం సహకార సమృద్ధి లోన్లు ప్రభుత్వాలు మహిళ ఆర్థిక స్వయం సమృద్ధి కొరకు ఇవ్వడం జరిగింది కానీ కొన్ని బ్యాంకులు బ్యాంకులు భరించాల్సిన ఫీజులను మహిళ గ్రూపులలో మీద చార్జీలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసం? =దీ× నిబంధనల ప్రకారం బ్యాంకులు భరించాల్సిన ఫీజును మహిళ గ్రూపుల నుండి వసూలు చేస్తున్నారుచీజ+ుజ నిబంధన ప్రకారం లెండింగ్ బ్యాంకులో భరించాలి కానీ మహిళా సంఘాల గ్రూప్ నుండి వసూలు చేయడం విరుద్ధం వెంటనే ఈ వసూలు చేసిన ఫీజును మహిళలకు చెల్లించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



# 20 లక్షల విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,సెప్టెంబర్,15:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ మండల పరిధిలోని లబ్ధిదారులకు రూ. 20 లక్షల విలువైన 50 ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్ ) చెక్కులను వేములవాడ పట్టణంలోని తన నివాసంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రజా ప్రభుత్వం నుంచి సంక్షేమ ఫలాలు అందుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వకుళభరణం శ్రీనివాస్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మాట తప్పని మడమ తిప్పని మహాత్మానగర్ సర్పంచ్

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆడపిల్ల జన్మిస్తే 5,016 అందజేస్తానని మహాత్మనగర్ ప్రజలకు హామీ ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకరం పొన్నాల సంపత్ భూలక్ష్మి దంపతులు సోమవారం మహాత్మనగర్ వాస్తవ్యులు ఎండీ నజీర్ చిన్న కుమారుడు నౌమన్ రిహాన దంపతులకు ఆడపిల్ల జన్మించిన సందర్భంగా ఐదు వేయిల పదహార్లు నగదు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ పొన్నాల సంపత్ మాట్లాడుతూ ఆడపిల్లను ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు అండగా నిలువాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ని ఆత్మీయ సన్మానం

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ పదిహేను (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఒగ్గు బాలరాజు యాదవ్ ను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి , ఎస్.కె సాహెబ్ మర్రి శ్రీనివాస్ రెడ్డి.



# డిజిటల్ క్రాప్ బుకింగ్‌పై రైతులకు అవగాహన

**ధర్మారం, సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):**

వానాకాలం పంటల నమోదు డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి (ఇన్‌చార్జ్ ఏఓ) ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. పంట నమోదు వాలంటీర్లు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి సర్వే నిర్వహించి డిజిటల్ క్రాప్ బుకింగ్‌లో నమోదు చేస్తారని పేర్కొన్నారు.పంట నమోదు పూర్తయిన వెంటనే భూమి పాస్‌బుక్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు సందేశం వస్తుందని తెలిపారు. ఆ సందేశంలో రైతు సర్వే నంబర్‌తో పాటు సాగు చేసిన పంట వివరాలు ఉంటాయని చెప్పారు. పంట వివరాలు తప్పుగా నమోదైనట్లయితే సంబంధిత రైతులు వెంటనే తమ ఏఈఓకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.తప్పుగా నమోదైన పంట వివరాలను సరిచేయకపోతే పంట ఉత్పత్తులను విక్రయించే సమయంలో ఐకేపీ (వరి), సీసీఐ (పత్తి) కేంద్రాల్లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఏఓ ప్రకాష్ తెలిపారు.గమనిక: పంట వివరాలు తప్పుగా నమోదైన రైతులు మాత్రమే సంబంధిత ఏఈఓను సంప్రదించాలని సూచించారు.



# రాజన్న ప్రసాదంగా కోడెల పంపిణీ

## - భక్తులు పాలు మరవని చిన్న కోడెలను సమర్పించవద్దు

## - భక్తులకు అందుబాటులో నిజ కోడె సమర్పించే అవకాశం

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## - హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - రైతులకు జతల కోడెల పంపిణీ





**వేములవాడ,సెప్టెంబర్,15:ప్రజాజ్యోతి.**

రైతులకు రాజన్న ప్రసాదంగా కోడెలను పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో కోడెలను సన్న, చిన్నకారు రైతులకు రాజన్న ప్రసాదంగా అందించే కార్యక్రమాన్ని మంగళవారం ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు కోడెలను అందజేశారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కోరిన కోరికలు తీర్చే తండ్రిగా భక్తుల విశ్వాసాన్ని పొందిన రాజన్నకు కోడె మొక్కు చెల్లించడం విశిష్టమైన సంప్రదాయమన్నారు. కోడెలను గతంలో స్వచ్ఛంద సంస్థలకు అందించే సమయంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ నేపథ్యంలో నిరుపేదలు, సన్న, చిన్నకారు రైతులకు అందించాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని మరింత పద్ధతిగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు, సన్న, చిన్నకారు రైతులను ఎంపిక చేసి కోడెలను అందిస్తున్నట్లు వివరించారు.

### కోడెలను సంరక్షించాలి

రైతులు రాజన్న ప్రసాదంగా భావించి, తమ బిడ్డలను ఎలా చూసుకుంటారో అలాగే కోడెలను సంరక్షించాలని కోరారు. కోడెల సంరక్షణపై దేవాదాయ, పశుసంవర్ధక శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. కోడెలను అక్రమంగా తరలించడం లేదా ఇతర మార్గాల్లో వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### పాలు మరవని కోడెలను ఇవ్వకూడదు

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తులు పాలు మరువని కోడెలను ఇవ్వకూడదని ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు. చిన్న కోడెలను దూర ప్రాంతాల నుంచి తరలించడం, ఒత్తిడి, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అలాగే జెర్సీ జాతి కోడెలు కూడా ఇవ్వద్దని సూచించారు. ఎదిగిన, ఆరోగ్యంగా ఉన్న దేశీ కోడెలను మాత్రమే సమర్పించాలని సూచించారు.

### కోడెలకు నాణ్యమైన దాణా, వైద్య సేవలు

కోడెలకు ఆరోగ్య సమస్యలు రాకుండా టీకాలు, వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. నాణ్యమైన పోషకాహారం, దాణా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### 45 ఎకరాల్లో అధునాతన గోశాల

శ్రావణ మాసంలోని ఒక సోమవారం రోజున తొలిసారిగా 13 వేలకుపైగా కోడె మొక్కు టికెట్లు విక్రయమయ్యాయని, స్వామివారికి వివిధ మొక్కుల టికెట్ల ద్వారా రూ.54 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. రాజన్నపై భక్తులకు ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనమన్నారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి వద్ద అధునాతన గోశాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో, అదే తరహాలో వేములవాడలోనూ గోశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. వేములవాడ పరిధిలో 45 ఎకరాల స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. గోశాల పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయానికి ప్రత్యేకంగా ఒక వెటర్నరీ వైద్యుడిని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని, దీనికి సంబంధించి దేవస్థానం ఈఓ, జిల్లా కలెక్టర్ స్థాయిలో చర్చించి అధికారికంగా ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. త్వరలోనే నియమిస్తామని వివరించారు. అనారోగ్యానికి గురైన కోడెలను దూరంగా ఉంచి అవసరమైన వైద్యం అందించేందుకు ఎకరం స్థలాన్ని వినియోగించనున్నట్లు వివరించారు. భక్తులు ఆలయంలో నిజ కోడెను సమర్పించే అవకాశం ఉందని, ఆలయ అధికారులను సంప్రదించి.. నిర్ణీత రుసుం చెల్లించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

### భక్తుల ఆరోగ్యానికి ప్రత్యేక వైద్య శిబిరాలు

భక్తుల ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ అధికారులతో చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రత్యేకంగా వైద్య శిబిరాలను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

### రూ.250 కోట్లకు పైగా కేటాయింపు

భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శనాలు, వసతులు, మొక్కులు చెల్లించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు మొత్తంగా రూ.250 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

### అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ : జిల్లా కలెక్టర్

భక్తులు సమర్పించిన కోడెలను గోశాలలో సంరక్షిస్తూ, జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు.ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి కోడెల పంపిణీ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా, ప్రెస్ నోట్ జారీ చేసి, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి, భూమి, పశువుల సంరక్షణకు అవసరమైన ఆహారం, నీరు, మేత అందించే సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హుల నుంచి స్వీయ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవడంతో పాటు వ్యక్తిగతంగా పరిశీలించి కోడెలను అందిస్తున్నట్లు తెలిపారు. అనారోగ్యంతో లేదా బలహీన స్థితిలో ఉన్న కోడెలను చివరి దశలో గోశాలకు తీసుకురావడం వల్ల వాటిని సంరక్షించడం కష్టమవుతుందని తెలిపారు.అత్యంత దయనీయ స్థితిలో ఉన్న కోడెలను గోశాలలో వదిలివెళ్లకుండా, ముందుగా గోశాల నిర్వాహకులను సంప్రదించి అధికారికంగా అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న కోడెలను పలువురు భక్తులు చివరి దశలో తీసుకొచ్చి వదిలివెళ్తున్న పరిస్థితులు ఇటీవల ఆలయ ఈఓ, పశు సంవర్ధక శాఖ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. భక్తులు ఆలయ అధికారుల సూచన మేరకు కోడెలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ ఛైర్మన్ రాకేశ్, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీధర్, తహసీల్దార్ జయంత్, పలువురు కౌన్సిలర్లు, ఏఓలు, పశు సంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా ఆరెల్లి కిరణ్ గౌడ్





**మంథని, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా ఆరెల్లి కిరణ్ గౌడ్ నియమితులయ్యాడు. మంథని మండలం సూరయ్యా పల్లికి చెందిన కిరణ్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిగా, పెద్దపెల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జిగా పనిచేశాడు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు అనుచరుడుగా కిరణ్ గౌడ్ పనిచేస్తున్నాడు. సోషల్ మీడియాలో కిరణ్ గౌడ్ ఇప్పటికే చేసిన సేవలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నూతన బాధ్యత అప్పగించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అందించిన ఆశీర్వాదాలతో నన్ను తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నియమించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాడు.

డ్రైవర్ స్థాయి నుంచి మండల, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గా పనిచేసి ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా హర్షణీయమని కిరణ్ గౌడ్ అన్నాడు. కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకులకు, కార్యకర్తలకు ఇది ఒక గుర్తింపు ఉంటుందని చెప్పడానికి నాకు కట్టబెట్టిన బాధ్యత తెలుపుతుందన్నాడు. ఈ నూతన బాధ్యతను ఎంతో నిబద్ధతతో, నిజాయితీతో నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, నాయకుల ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నాడు. ఆరెల్లి కిరణ్ గౌడ్ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నూతన బాధ్యతలు స్వీకరించడంతో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాలువతో సత్కరించి, అభినందించారు.

# యువకుడి ఆత్మహత్య

**వేములవాడ,సెప్టెంబర్,15:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన గొర్రె అవినాష్ తండ్రి శంకరయ్య వయస్సు 22 సంవత్సరాలు అనే యువకుడు బైండ్ల కులానికి చెందిన వాడు నిన్న రాత్రి తన ఇంట్లో ఉరి వేసుకొని మరణించినాడు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు వేములవాడ రూరల్ ఎస్ ఈ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.వివరాలు.. అవినాష్ తన వృత్తి అయిన బైండ్ల పని చేస్తూ వచ్చిన డబ్బుతో మద్యం సేవిస్తూ, డబ్బులు వృధా ఖర్చు చేస్తుండేవాడని తల్లిదండ్రులు అలా చేయకు అని చాలా సార్లు చెప్పిన కూడా వినకుండా మద్యానికి బానిసై నిన్న రాత్రి అధికంగా మద్యం సేవించి మద్యం మత్తు లో ఇంట్లో ఫ్యాన్ కు లుంగీ తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, తండ్రి శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వేములవాడ రూరల్ ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.



# విజన్ హై స్కూల్ లో ఘనంగా హిందీ దివస్

## కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్

**కొత్తపల్లి / సెప్టెంబర్ 15 , (ప్రజా జ్యోతి)**

ఈ రోజు కరీంనగర్ లోని విజన్ హై స్కూల్ లో హిందీ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్లోనే హిందీ ఉపాధ్యాయులను స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ గారు ఘనంగా సత్కరించి వారికి హిందీ డే శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. అదేవిధంగా హిందీ భాష మన జాతీయ భాష, భారత దేశంలో అత్యధికంగా ప్రజలు మాట్లాడుతున్న భాష ఈ హిందీ భాష మరియు ప్రపంచంలోనే అత్యధికంగా మాట్లాడుతున్న భాషలలో హిందీ భాష 3వ స్థానంలో ఉన్నది. కావున హిందీ భాష విద్యార్థిని విద్యార్థులు అందరూ నేర్చుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సందవేణి వెంకట్ ఉపా ధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీలో ఇంజనీర్స్ డే వేడుకలు

**చొప్పదండి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత మాట్లాడుతూ ఇంజనీర్ల నైపుణ్యం అభినంద నీయమని, రైల్వే, వాటర్, ఎయిర్పోర్టుల ప్రాజెక్టు నిర్మాణాలలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నాగరాజు, వల్లాల జగన్, కొల్లూరి ఆనందం, దూస రాము, గొల్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రినీ వ్యాన్ ఢీకొని యువకుడు మృతి

**చొప్పదండి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం చాకుంట క్రాస్ రోడ్ సమీపంలో మంగళవారం ఉదయం ట్రాలీ ఆటో ఢీకొని చికిత్స పొందుతూ చొప్పదండి కి చెందిన రాజకుమార్(32) మృతి చెందారు. రాజ్ కుమార్ బైక్ పై కరీంనగర్ వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న ట్రాలీ ఢీకొనడంతో బైక్ పై ఉన్న మరో ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. మృతుడు భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు.



# మూసి వరదల నుండి భాగ్యనగరాన్ని కాపాడిన అపర మేధావి మోక్షగుండం

## విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

**వేములవాడ,సెప్టెంబర్,15:ప్రజాజ్యోతి.**

భారత ప్రముఖ ఇంజనీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 165 వ, జయంతి మరియు జాతీయ ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో మోక్షగుండం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి జాతీయ ఇంజనీర్ దినోత్సవం సందర్భంగా స్థానిక యువ ఇంజనీర్ తోట దేవరాజును శాలువాతో సన్మానించి, భగవద్గీతను బహుకరించనైనది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ “భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారత దేశ ప్రముఖ ఇంజనీర్ గాను, పాలనాదక్షుని గాను ఎంతో కీర్తిని సొంతం చేసుకున్నారని, ఇంజనీరింగ్ విభాగంలో 30 సంవత్సరాల పాటు అపారమైన సేవలను అందించి దేశ ప్రగతికి ఎంతగానో దోహదపడ్డారని, భారత తొలితరం ఇంజనీర్ గా ఆయన మార్గదర్శకంలో రూపుదిద్దుకున్న నిర్మాణాలు నేటికీ చెక్కుచెదరలేదంటే అతిశయోక్తి కాదని, మూసీ నది వరద నివారణ, వైజాగ్ పోర్ట్ నిర్మాణం సహా పలు ప్రాజెక్టులు ఆయన మేధస్సుకు ప్రతీకగా నిలిచాయని, మోక్షగుండం 1861 సెప్టెంబర్ 15న బెంగళూరు నగరానికి 60 మైళ్ళ దూరంలో గల చిక్కబళ్ళాపూర్ తాలూకా, ముద్దినహళ్లి గ్రామంలో మోక్షగుండం శ్రీనివాస శాస్త్రి, వెంకటలక్ష్మమ్మ అనే బ్రాహ్మణ దంపతులకు జన్మించారని, వీరి పూర్వీకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, ప్రకాశం జిల్లాలోని మోక్షగుండం గ్రామానికి చెందిన వారని, మోక్షగుండం ఇంజనీరింగ్, పరిపాల రంగంలో అనేక నూతన ఆవిష్కరణలకు ప్రసిద్ధి చెందారని, దేశవ్యాప్తంగా వివిధ జలాశయాల నిర్మాణం, రూపకల్పన చేశారని, అనేక విద్యాసంస్థలు, పరిశ్రమలు నెలకొల్పారని, నీటి ప్రవాహాలను మూసివేసే ఆటోమేటెడ్



తలుపులతో కూడిన బ్లాక్ సిస్టం ను అభివృద్ధి చేసిన ఘనత ఈయనదేనని, భారత్ లో ప్రణాళికలను రూపొందించి ‘ప్రణాళికా పితామహుడి‘గా పేరొందారని, ‘భారత ఇంజనీరింగ్ పితామహుడు‘గా పేర్కొనే విశ్వేశ్వర జయంతి (సెప్టెంబర్ 15 న) రోజున జాతీయ ఇంజనీర్ల దినోత్సవం గా జరుపుకుంటున్నామని, 1906– 07లో నీటి సరఫరా, నీటిపారుదల వ్యవస్థ పై అధ్యయనం చేయాల్సిందిగా బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను బ్రిటిష్ కాలనీ ఆఫ్ ఆడే (ప్రస్తుత యెమెన్)కు పంపిందని, అక్కడ శృష్క ప్రాంతాన్ని పరిశీలించి, సమీపంలోని నదీ తల్పాల్లో ఇంకుడు బావులను ఉపయోగించి భూగర్భ నీటి సేకరణ, పంపింగ్ వ్యవస్థను విజయవంతంగా రూపొందించారని, 1903 లో పూణే సమీపంలోని ఖడక్ వాస్లా డ్యాం వద్ద ఆటోమేటిక్ వాటర్ ప్లాంట్ గేట్ల వ్యవస్థను రూపొందించారని, దీనికి ఆయన పేటెంట్ కూడా పొందారని, వరద సమయంలో నీటి ప్రవాహానికి తగ్గట్టు ఆనకట్టకు ఎలాంటి ప్రమాదం జరగకుండా నీటిని నిలువ చేయడం వీటి ప్రత్యేకత అని, తర్వాతి కాలంలో ఈ వ్యవస్థను గ్వాలియర్ లోని టిగ్రా ఆనకట్ట, మైసూర్ లోని కృష్ణరాజసాగర్ డ్యాం వద్ద ఏర్పాటు చేశారని, మోక్షగుండం 1918 వరకు మైసూర్ సంస్థానం దివానుగా



పనిచేశారని, ఆ సమయంలో మైసూర్ సోప్ ఫ్యాక్టరీ పారాసిటాయిడ్ ల్యాబొరేటరీ, భద్రావతి లోని మైసూర్ ఐరన్ అండ్ స్టీల్ వర్క్స్, బెంగుళూరు పాలిటెక్నిక్ (ప్రస్తుతం శ్రీ జయచామరాజేంద్ర పాలిటెక్నిక్) సంస్థలను నెలకొల్పారని, 1955లో భారత ప్రభుత్వం ఆయనను అత్యున్నత పౌర పురస్కారం ‘భారతరత్న‘తో గౌరవించిందని, బ్రిటిష్ ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం ‘బ్రిటిష్ నైట్ హుడ్ ‘ప్రధానం చేసిందని, దానితో ఆయన పేరుకు ముందు ‘సర్‘బిరుదు వచ్చి చేరిందని, హైదరాబాద్, విశాఖపట్నాలకు విశ్వేశ్వరయ్య చేసిన మేలు, ఆర్థిక ప్రణాళికా పితామహుడు అందించిన సేవలు, అవార్డులు, గౌరవాలు చిరస్మరణీయమైనవని, నేటి యువ ఇంజనీర్లకు ఎంతో మార్గదర్శకం“ అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బాలసాని తిరుపతి గౌడ్, వడ్నాల భగవంతరావు, ఉపాధ్యాయుడు కంకెల్కార్ మోహన్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట.

## - అల్పాహార పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.

## - ప్రభుత్వ విప్. చింతకుంట విజయ రామారావు.

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 15**

**(ప్రజా జ్యోతి)**



ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని. పెద్దపల్లి శాసనసభ్యుడు ప్రభుత్వ విప్పు చింతకుంట విజయ రమణా రావు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో. హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో. ఏర్పాటుచేసిన హల్పహార ప్రారం భోత్సవ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం రోజున ప్రారంభించారు. విద్యార్థుల తో. కలసి భుజించారు. ఈ కార్యక్రమంలో. తహసిల్దార్ డాక్టర్ రాపల్లి రాముడు. ఎంపీడీవో సురేందర్ కుమార్ .మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మాజీ జెడ్పిటిసి లంక సదయ్య. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేనసదయ్య. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సింగిడి విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి. ఎంఈఓ సిరిమల మహేష్ . స్థానిక సర్పంచ్ బంగారి రమే సు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. మునీర్. కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి శివరామకృష్ణ. మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్. వివిధ గ్రామాల. సర్పంచులు. వివిధ శాఖల అధికారులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి రీసర్వేపై

## ప్రత్యేక గ్రామసభ

**చిగురుమామిడి/సెప్టెంబర్ 15/ప్రజా జ్యోతి,**

చిగురుమామిడిమండలంలొని కొండాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ అధ్యక్షతన భూభారతి రీ సర్వేపై ప్రత్యేక గ్రామసభ మంగళవారం నిర్వహించారు. ఈ గ్రామ సభకు ఏడీసీ కిషన్ రావు, డి. ఐ, శ్రీనివాస్,తహశీల్దార్ కనకయ్య హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కొండాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేశామని, గ్రామస్తులందరూ రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొండాపూర్ గ్రామ పరిధిలో 1054 ఎకరాల భూమి, 381 సర్వే నెంబర్లు ఉన్నాయని ,ఇందులో 8 ఎకరాలు గ్రామ కంఠం, ప్రభుత్వ భూమి 83 ఎకరాలు, ప్రైవేట్ పట్టా భూమి 951 ఎకరాలు, 365 సర్వే నెంబర్లు ఉండగా 627 మంది పట్టాదారులు ఉన్నట్లు తెలిపారు. ఈ సర్వేలో ప్రతీ భూమిని సర్వే ద్వారా పరిశీలించి దృవీకరిస్తామని తెలిపారు. రైతులు అభ్యంతరాలు, సమస్యలు ఉంటే సర్వేయర్ కు తెలియజేయలని అన్నారు.ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు, సర్వేయర్ బాలమురళీకృష్ణ, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద రాతుపల్లి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు ప్రజా జ్యోతి వార్తకు స్పందన

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. పెద్దరాత్ పల్లి గ్రామంలో. ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను. ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. సీసీ కెమెరాల దొంగతనం వార్తను ఇటీవల ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురించగా. స్పందించిన గ్రామ పాలకవర్గం. దొంగిలించిన. సీసీ కెమెరాల స్థలంలో మంగళవారం రోజున మళ్లీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావిశెట్టి లత సారయ్య .ఉపసర్పంచి విష్ణువర్ధన్. వార్డు సభ్యులు బండి లక్ష్మి. గూట్ల నరేష్. కుంట శిరీష. ఆషాడపు స్వరూప. బండి శ్రీధర్. పులి సాగర్ రెడ్డి. ఓరుగంటి కవిత గ్రామస్తులు.తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ హరి హర క్షేత్రంలో యజ్ఞ మహోత్సవం

**చొప్పదండి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణంలోని శ్రీ హరిహర క్షేత్రంలో గురువారం విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఉదయం 9 గంటల నుండి శ్రీ రమా సత్యనారాయణ స్వామి, శ్రీ గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి, భక్త ఆంజనేయ స్వామి వారలకు పంచ అమృతాలతో అభిషేకము జరుగుతుందని పేర్కొన్నారు.ఉదయం శ్రీ విశ్వకర్మ గాయత్రి మాత యజ్ఞ మహోత్సవ పూజ,మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# ప్రకృతి వ్యవసాయంతో మేలు

## రైతు నేస్తం కార్యక్రమంలో కిట్ల పంపిణీ

**ఇల్లందకుంట, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**



రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇల్లందకుంట రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన ఇల్లందకుంట మండలంలోని మల్యాల సమూహ రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు.రైతులకు ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు, తక్కువ పెట్టుబడితో సాగు చేపట్టే విధానాలు, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించడం, భూసారాన్ని కాపాడుకోవడం వంటి అంశాలపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన పంటలను పండించడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వాగ్గొడు రామన్నపల్లె సర్పంచ్ చింతం శ్రీలత రాంబాబు, వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు రాకేష్, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గణనాథునికి పూజలు, అన్నదానం

### ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రులు జరుపుకోవాలి: సీఐ వీరప్రసాద్

### కౌన్సిలర్ ఇప్పపూల మమత అజయ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం





**వేములవాడ,సెప్టెంబర్,15:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి పార్టీ నేతలు, కార్యకర్తలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పట్టణ కౌన్సిలర్ ఇప్పపూల మమత అజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నాయకులు ప్రారంభించారు. ఈ అన్నదానంలో పట్టణ ప్రజలు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దంపతులు మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు పట్టణంలో సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని, స్వామివారి కృపాతో పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.మరోవైపు వేములవాడ పట్టణంలో నెలకొల్పినటువంటి గణనాథుల వద్ద ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొల్పిన పలు వినాయక మండపాలను ఆయన స్వయంగా సందర్శించి, నిర్వాహకులకు భద్రతా సూచనలు చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో, ఆధ్యాత్మిక శోభతో జరుపుకోవాలని ప్రజలను కోరారు. పోలీసు శాఖ తరపున అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీఐ స్పష్టం చేశారు.



# మోట్ల పల్లి గ్రామంలో .ఓటర్ లిస్ట్ సవరణ

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మొట్లపల్లి గ్రామంలో గల. గ్రామ పంచాయతీ కార్యాలయంలో. సర్ సర్వేలో భాగంగా అధికారులుఓటర్ లిస్ట్ సవరణ కార్యక్రమాన్ని మంగళవారం రోజున అధికారులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుల మనోహర్రావు .ఆర్ఐ. వినోద్ . జిపిఓ.స్వాతి. బిఎల్వోలు. గాదర్ల సుజాత. బెజ్జాల రాణి. తదితరులు పాల్గొన్నారు.

# మేలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి- ఏం ఎల్ ఏ కవ్వంపెల్లి





**ఇల్లంతకుంటసెప్టెంబర్15(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను మానకొండూర్ ఏం ఎల్ ఏ టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం రోజు పరిశీలించారు ఈ సందర్భంగా ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతి, మౌలిక వసతులు, అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏం ఎల్ ఏ సత్యనారాయణ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.వచ్చే ఏడాది మే నెలలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఇల్లంతకుంట మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముస్కానిపేట గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి .రాజు , పి ఏ సి ఎస్ చైర్మన్ వుట్కూరి వెంకటరమణా రెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకి పౌష్టికాహారం అందించాలి

## - సూపర్వైజర్ శోభారాణి

చిన్నారులకు పౌష్టికాహారం అందించడం వారి ఆరోగ్యాన్ని కాపాడడం ఎదుగుదలకు అవసరమైన పోషక విలువలపై తల్లిదండ్రులకు కల్పించడమే లక్ష్యంగా పోషక వారోత్సవాలు నిర్వహించినట్లు అంగన్వాడీ సూపర్వైజర్ శోభారాణి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని మొగిలిపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా పోషక వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ శోభారాణి మాట్లాడుతూ చిన్నారులకు అవసరమైన పోషకాహారం,సమతుల్య ఆహారం,పరిశుభ్రత ఆరోగ్య పరిస్థితుల, వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు.పిల్లలకు క్రమం తప్పకుండా పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్యామల, పుష్ప,నవీన,రజిత, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ పేదల గూడు గోడు ఎప్పటికి ?

## - స్థలం లేని పేదల సొంతింటి కల నెరవేరేనా ? హామీలు అమలు జరిగేనా ?.. పేదల గూడు గోడు తీరేనా ?

## అసంపూర్తి ఇళ్లకు మోక్షమెప్పుడు.. స్థలం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు అందని ద్రాక్షేనా ?

## ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూస్తున్న ఇల్లు స్థలం లేని పేదలు,

**ఎండపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి,**

మండలంలో కొన్ని గ్రామాల్లో ప్రభుత్వాలు మారుతున్నా.. పేదల సొంతింటి కల మాత్రం సాకారం కావడం లేదు. ఎన్నికల సమయంలో పేదలకు సొంత గూడు కల్పిస్తామని హామీలు ఇస్తున్న పాలకులు.. ఆ తర్వాత అమలులో మాత్రం ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక నిరుపేద కుటుంబాలు ఏళ్ల తరబడి అద్దె ఇళ్లు, రేకుల షెడ్లులో జీవనం సాగిస్తున్నారు,





### గత పథకాల ఇళ్లకు గ్రహణం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు చేపట్టిన పనుల్లో కొన్ని మధ్యలోనే నిలిచిపోయాయి. గోడలు నిర్మించి పైకప్పులు లేకపోవడం, పైకప్పులు వేసినా తలుపులు, కిటికీలు వంటి పనులు పూర్తికాకపోవడం వంటి కారణాలతో ఇళ్లు అసంపూర్తిగా మిగిలాయి. ఏళ్లు గడుస్తున్నా వాటి నిర్మాణం పూర్తికాక లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఖర్చు చేసిన ప్రజాధనం వృథా కాకుండా అసంపూర్తి ఇళ్లను గుర్తించి పూర్తి చేయాల్సిన అవసరం ఉంది.

### ఇందిరమ్మ ఇళ్లపై ఆశలు

ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లోకి రావడంతో ఇల్లు లేని పేదల్లో ఆశలు చిగురించాయి. అయితే సొంత స్థలం ఉన్న అర్హులకు ఇళ్లు మంజూరు చేసే విధానం కొనసాగితే.. ఇంటి స్థలం కూడా లేని నిరుపేదల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న తలెత్తుతోంది. స్థలాల ధరలు పెరగడంతో కూలి, చిన్నచిన్న పనులపై ఆధారపడే కుటుంబాలు సొంతంగా స్థలం కొనుగోలు చేసుకోలేని పరిస్థితి నెలకొంది.

### అద్దె భారంతో అవస్థలు

సొంత ఇల్లు లేకపోవడంతో పేద కుటుంబాలకు ప్రతి నెలా అద్దె చెల్లింపు భారంగా మారుతోంది. కొందరు రేకుల షెడ్లలో, మరికొందరు బంధువుల ఇళ్లలో తాత్కాలికంగా కాలం వెళ్లదీస్తున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, అత్యంత పేద కుటుంబాలకు ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది.

### స్థలం లేనివారికీ అవకాశం

ఇంటి స్థలం లేకపోవడం పేదల తప్పు కాదని, ఆర్థిక స్థోమత లేకపోవడమే ప్రధాన కారణమని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నచోట అర్హులను గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించి, అనంతరం ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. స్థలం, ఇల్లు రెండూ లేని కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### అసంపూర్తి ఇళ్ల సంగతేంటి?

గతంలో మంజూరై నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో ఆగిపోయిన ఇళ్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. లబ్ధిదారుల వివరాలతో సమగ్ర సర్వే నిర్వహించి, మిగిలిన పనులకు అవసరమైన నిధులు కేటాయించి ఇళ్లను పూర్తి చేస్తే ఇప్పటికే ఏళ్లుగా ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఉపశమనం లభిస్తుంది.

### హామీలు కాదు.. కార్యాచరణ కావాలి

పేదల సంక్షేమమే ధ్యేయమని చెబుతున్న ప్రభుత్వం..స్థలం, ఇల్లు రెండూ లేని కుటుంబాల విషయంలో స్పష్టమైన విధానం ప్రకటించాల్సిన అవసరం ఉంది.స్థలం లేని అర్హులను గుర్తించడం, ప్రభుత్వ భూముల్లో ఇంటి స్థలాలు కేటాయించడం, గత పథకాలలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేయడం వంటి చర్యలు చేపట్టాలని, కోరుతున్నారు అలాగే అసంపూర్తి నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు చెట్లు చేమలతో నిండుకొని చెడు కార్యకలాపాలు చోటు చేసుకునే అవకాశం లేకపోలేదు ,కాగా సొంత గూడు కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదల ఆశలు ఈసారైనా నెరవేరుతాయా,స్థలం లేని కుటుంబాలకు ఇంటి స్థలం కల్పించి ఇందిరమ్మ ఇళ్లకు అవకాశం కల్పిస్తారా లేక గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లకు మోక్షం కల్పిస్తారా అన్నది వేచి చూడాల్సిందే.

# సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

## - అప్రమత్తంగా విధులు నిర్వహించాలి - గంజాయి నియంత్రణకు సమాచార వ్యవస్థ మరింత బలోపేతం చేయాలి

## - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంథని, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆగస్టు నెల నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీపీలు, అడిషనల్ డీసీపీ (అడ్మిన్), ఏసీపీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.సమావేశంలో ముందుగా పోలీస్ స్టేషన్,డివిజన్, జోన్ వారీగా పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. నిందితుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాల్లో కేసుల ప్రస్తుత స్థితిగతులను పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా కమిషనరేట్ పరిధిలో నమోదైన తీవ్రమైన నేరాలు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, అదృశ్యమైన వ్యక్తుల కేసులు, గంజాయి కేసులు, రోడ్డు ప్రమాద కేసులతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పాత కేసుల దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ వారీగా ఆన్‌లైన్‌లో నమోదైన పెండింగ్ అంశాలను సమీక్షించారు. నేరాల నియంత్రణకు అధికారులు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై కూడా చర్చించారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటూ అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని ఆదేశించారు. పొరుగు జిల్లాలు, రాష్ట్రాల్లో చోటుచేసుకునే పరిణామాలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నచిన్న విషయాలు కూడా పోలీసులకు తెలిసే విధంగా సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.తీవ్రమైన నేరాలు, పోక్సో, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) నివేదికలు పెండింగ్‌లో లేకుండా చూడాలని ఆదేశించారు. తీవ్రమైన నేరాలు, యూఐ కేసులపై డీసీపీలు ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, వారానికోసారి సమీక్షించాలని సూచించారు.ఆస్తి నేరాలు, గొలుసు దొంగతనాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, సీసీఎస్, స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సరిహద్దు పోలీస్ స్టేషన్ల పరిధిలో కనిపించే విధంగా పోలీసింగ్, విస్తృతంగా గస్తీ, ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రజలతో సంబంధాలను మరింత పెంచాలని ఆదేశించారు.మహిళలు, బాలల



భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, లైంగిక నేరాలకు సంబంధించిన కేసులను నిర్దేశిత కాలపరిమితిలోగా దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. షీ టీమ్స్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని, వినాయక మండపాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలను గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.కేసుల దర్యాప్తుతో పాటు కోర్టు కేసుల పరిష్కారంపై కూడా అధికారులు వ్యక్తిగతంగా దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. నిందితులకు చట్టప్రకారం శిక్ష పడేలా సమర్థవంతంగా పనిచేసి, నేర నిర్ధారణ శాతాన్ని పెంచేందుకు డీసీపీలు నిరంతరం సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. కోర్టు కేసుల పురోగతిని సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న నాన్-బెయిలబుల్ వారెంట్లను (ఎన్‌బీడబ్ల్యూ) ప్రత్యేక దృష్టితో అమలు చేయాలని ఆదేశించారు.గంజాయి అక్రమ సరఫరా, రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అదృశ్యమైన వ్యక్తుల కేసులను డీఎస్పీ స్థాయి అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆర్థిక నేరాల్లో నేరపూరితంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి, చట్టప్రకారం స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. సైబర్ నేర విభాగం పనితీరును పోలీస్ కమిషనర్ అభినందించారు. చట్టప్రకారం కేసు నమోదు చేయాల్సిన ప్రతి సందర్భంలో తప్పనిసరిగా కేసు నమోదు చేయాలని సూచించారు. డీజీపీ, సీసీసీ పిటిషన్లతో పాటు ఇతర పిటిషన్లను త్వరితగతిన విచారించాలని, ఫిర్యాదు నిజమని తేలితే కేసు నమోదు చేయాలని, తప్పుడు ఫిర్యాదుల విషయంలో ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

**- గణేష్ నవరాత్రి ఉత్సవాలపై ప్రత్యేక ఆదేశాలు**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు



చేపట్టాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అధికారులను ఆదేశించారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జన శోభాయాత్ర ముగిసే వరకు ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు.వినాయక మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి మండప నిర్వాహకుడి వివరాలను పూర్తిగా సేకరించాలని ఆదేశించారు.ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, కీలక ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు మండప నిర్వాహకులే బాధ్యత వహించాలని, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్ల కోసం సంబంధిత శాఖలతో ముందుగానే సమన్వయం చేసుకోవాలని సూచించారు.సామాజిక మాధ్యమాల్లో తప్పుడు, రెచ్చగొట్టే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టినా, వాటిని ఇతరులకు పంపించినా చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. కమిషనరేట్ పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక సామాజిక మాధ్యమాల విభాగం,నియంత్రణ గది ఏర్పాటు చేశామని, సామాజిక మాధ్యమాల్లో వెలువడే పోస్టులను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్‌రావు, సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డి, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# తోటి గ్రామీణ వైద్యుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**కొడిమ్యాల, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఎండపల్లి మండలం గుల్లపేటకు చెందిన ఆర్ఎంపీ వైద్యుడు జగన్ కుటుంబానికి కొడిమ్యాల మండలానికి చెందిన తోటి గ్రామీణ వైద్యులు అండగా నిలిచారు. జగన్ మృతిచెందిన విషయం తెలుసుకున్న తోటి వైద్యులు తమ వంతు సహాయంగా రూ.16 వేల ఆర్థిక సహాయాన్ని సేకరించి ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో తోటి వైద్యులు అందించిన సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# రైతులు భూముల సర్వేకు సహకరించాలి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

- సింగారంలో రీ సర్వేపై గ్రామసభ....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 15(: ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలం లోని సింగారం గ్రామంలో భూముల రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కోరారు. ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో మంగళవారం భూముల రీ సర్వేపై నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడారు. భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా సేకరించాలని అధికారులకు సూచించారు. రీసర్వే పనులకు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని, నిర్ణీత సమయంలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో సర్వే నిర్వహించే ముందు సంబంధిత సర్వే నంబర్ల భూముల వివరాలను జీపీఓలు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా రైతులకు తెలియజేయాలని సూచించారు. గ్రామ సరిహద్దుల రీసర్వేతో పాటు ఇతర సర్వే పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రీసర్వేపై రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని, భూముల వివరాల సేకరణలో అధికారులకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన 30 మంది విస్డం హై స్కూల్ విద్యార్థులు

**రాయికల్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)**

పట్టణంలోని స్థానిక బాయ్స్ హై స్కూల్ మైదానంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలలో విస్డం హై స్కూల్ కు చెందిన విద్యార్థులు కబడ్డీ అండర్ 17 బాల బాలికల విభాగంలో మారంపల్లి శ్రేయాస్, పంచతి విష్ణుప్రియ, మధు వర్షిని, వాలీబాల్ అండర్ 17 బాల బాలికల విభాగంలో కాసారపు మహీధర్, ఐలవేణి మహిత, మూల వరునిక, అండర్ 14 వాలీబాల్ బాలబాలికల విభాగంలో ఎద్దండి రూప్యరెడ్డి, గోపు జాశ్విని, ముక్కెర సిద్దు, అండర్ 14 కబడ్డీ లో ధనరేకుల హర్షిత్, అండర్ 17 అండర్ 14 ఖోఖో లో మేకల రిషిత్ యాదవ్, పులవేణి మహిధర్, బోడ మిధున, అథ్లెటిక్స్ లో అండర్ 17 బాయ్స్ డిస్కస్ త్రో కాసారపు మహీధర్ ప్రథమ స్థానం, అండర్ 14 గర్ల్స్ విభాగంలో చిదుమళ్ళ శాన్విక 100, 200,హై జంప్ లో మొదటి స్థానం, బోడ మిధున ( లాంగ్ జంప్ &200మీ )ద్వితీయ స్థానం, 14 బాయ్స్ డిస్కస్ త్రో లో ముక్కెర సిద్దు ద్వితీయ స్థానం, అండర్ 17 బాయ్స్ క్రికెట్ విభాగంలో కాసారపు మహీధర్, మేకల రిషిత్ యాదవ్, బోరకుంట హర్షిత్, అండర్ 14 బాయ్స్ లో నక్కదాసరి రిత్వేష్, పులవేణి మహిధర్, లింగాల నిశితార్ద్, ముక్కెర సిద్దు, తుమ్మల నిక్షిత్, అండర్ 17, 14 గర్ల్స్ చెస్ విభాగంలో ఉమ్మె కుల్సుం, ఎలిపెద్ది అక్షర అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని, ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్ పీడీ కె. రాజగోపాల్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను విస్డం హైస్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, పి ఈ టి లు రవిశ్ రెడ్డి, సునీత ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

# మోహన్‌రావుపేట పాఠశాలలో యూనిఫామ్స్, షూస్ పంపిణీ

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)**

కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఉచిత స్కూల్ యూనిఫామ్స్, షూస్ పంపిణీ కార్యక్రమాన్ని మోహన్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్ పాల్గొని విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యూనిఫామ్స్, షూస్‌ను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగానే ఈ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి,



విద్యార్థుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌రావు, ఉప సర్పంచ్ జాన వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి, వార్డు సభ్యులు బొలిశెట్టి రాజేందర్, జాన శ్రీనివాస్, ద్యావనపెల్లి అక్కెవ్వ, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూపతిపూర్ లో నాలుగవ గిరి ప్రదీక్షణ కార్యక్రమం

**రాయికల్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)**

ప్రతి నెల స్వాతి నక్షత్రం రోజు భూపతిపూర్ నక్కల గుట్ట నరసింహ స్వామీ దేవాలయ గిరిప్రదక్షిణ నిర్వహణ అర్చకులు కాకుస్తం వెంకట రమణ వెంకట కృష్ణ నిర్వహిస్తారని గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు భక్త బృందం తెలిపారు. స్వయంభుగా వెలసి భక్తుల కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చుతున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి అవతార స్వాతి నక్షతం మంగళవారం రోజు భక్తులు గోవింద నామంతో నినాదాలతో గిరిప్రదక్షిణ చేసారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాపకులైన గ్రామ వాస్తవ్యులు గోనె రాములు యాదవ్ భక్తులు కలిసి ధర్మగ్రంథాలను తలపై ఎత్తుకుని శ్రీ లక్ష్మీనారసింహ స్వామి వారి గుట్ట చుట్టు నాలుగవ గిరిప్రదక్షిణ చేసారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాకుస్తం వెంకటరమణ, కాకుస్తం వెంకట కృష్ణ మాట్లాడుతూ భక్తుల అభీష్టం మేరకు ప్రతి నెలకు ఒక సారి వచ్చే స్వాతి నక్షత్రం రోజు గిరిప్రదక్షిణ చేపట్టాలని నిర్ణయించామని, భగవత్ కార్యాన్ని భగవంతుడే చేయించుకుంటు న్నాడని అన్నారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు యాదవ్ మాట్లాడుతూ శ్రీ కొండగట్టు గిరిప్రదక్షిణ ప్రారంభైన నుండి ప్రతీసారి పాల్గొనడం ద్వారా స్వగ్రామమైన భూపతిపూర్ లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి గిరిప్రదక్షిణ కూడా చేపట్టాలనే సంకల్పం



రావడంతో దేవుడి అనుగ్రహం తో తేది: 25/06/2026 న పరాభవనామ సంవత్సరం జ్యేష్ఠ శుక్లపక్షం స్వాతి నక్షత్రం రోజు భక్తులతో కలిసి మొదటి గిరిప్రదక్షిణ చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతతో సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. గిరిప్రదక్షిణ కి భక్తులు తరలివచ్చి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి అనుగ్రహం పొందాలని అర్చకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం మహేందర్ -భావన,అర్చకులు వెంకట కృష్ణా, నాయకులు జక్కుల సాగర్,క్యాతం రాజారెడ్డి, నారాయణ,మల్లయ్య, నర్సారెడ్డీ, అనిల్, సంతోష్,శ్రీనివాస్, వెంకటాద్రి, అశోక్,మహిళలు పాల్గొన్నారు.

# రాయికల్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ ఎద్దండి రమేష్ రాయికల్ ,

**సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)**



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని రాయికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మరియు మండల అభివృద్ధి అధికారి శ్రీ బింగి చిరంజీవి మండల రెవెన్యూ అధికారి శ్రీ నాగార్జున చేతుల మీదుగా ఇటిక్యాల జెడ్ పి హెచ్ ఎస్ లో పనిచేస్తున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ ఎద్దండి రమేష్ అందుకున్నారు. గత 21 సంవత్సరాలుగా విద్యారంగంలో నిరంతరం చేస్తున్న సేవలకు గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు తెలియజేశారు. మంగళవారం ఈ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. విద్యావంతులు, ఉపాధ్యాయులు శ్రీ పొన్నం రమేష్ గారు, గాజంగి రాజేశం, కుంభాల శ్రీనివాస్, రెడ్డి కన్నవేణి మల్లారెడ్డి, డాక్టర్ పడాల తిరుపతి, శ్రీ కొల్లూరి రాజేందర్, రాజేశం, ముఖ్యర శేఖర్, మహేశ్వర శర్మ, సతీష్ అభయ్ రాజ్, దాసరి రామస్వామి, కృష్ణ హరి, కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, పుర్రె శ్రీధర్ తదితరులు రమేష్ ను అభినందించారు.

# బీర్ పూర్ లో వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్ర వేడుకలు: భక్తిశ్రద్ధలతో 2వ గిరి ప్రదక్షిణ







**బీర్ పూర్, 15 సెప్టెంబర్ 2026:**

బీర్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో మంగళవారం స్వామివారి జన్మ నక్షత్ర వేడుకలు భక్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని, ఆలయ దేవస్థానం మరియు పాలక మండలి ఆధ్వర్యంలో స్వామివారి జన్మ నక్షత్ర మహోత్సవ వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఉదయం 8:00 గంటలకు స్థానిక రథశాల నుండి స్వామివారి 2వ గిరి ప్రదక్షిణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది.మంగళవారం తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులు నామస్మరణలతో గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. బీర్ పూర్ మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి భగవత్ బంధువులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని కృపా కటాక్షాలు పొందారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థాన పాలక మండలి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించింది. యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో భక్తులకు నీటి సౌకర్యాన్ని సభ్యులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డి. కిరణ్, ఆలయ కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ ఎలమట్ల హరీష్, ఆలయ అర్చకులు పెద్ద సంతోషాచార్యులు, సంతోష్ ఆచార్యులు, మధు ఆచార్యులు, యువ చైతన్య యూత్ అధ్యక్షుడు హరీష్, ఉపాధ్యక్షుడు సుభాష్, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# బీర్ పూర్ మండలంలో ఘనంగా 'ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల' ప్రధానోత్సవం

**బీర్ పూర్, 15 సెప్టెంబర్ 2026:**

బీర్ పూర్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. 2026 విద్యా సంవత్సరానికి గానూ ఎంపికైన 15 మంది మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను, అలాగే జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న పలువురు గురువులను ఈ సందర్భంగా ఘనంగా





సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీర్ పూర్ ఎంపీడీఓ భీమేష్ మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని కొనియాడారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించుకోవడం మన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల్లో విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులు కోలిచాల సత్యరాజు, సంగు కుమారస్వామి, కాసం వేణుగోపాల్, మొహమ్మద్ ముజాహిర్ పాషా తో సహా మొత్తం 15 మంది మండల స్థాయి అవార్డు గ్రహీతలకు దుశ్శాలువాలు కప్పి, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ వేడుకలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యరాజు, మండల విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జేఎన్టీయూలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

**కొడిమ్యాల,సెప్టెంబర్ 15,(ప్రజాజ్యోతి):**

మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని సోమవారం ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. నరసింహ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ సాంకేతిక అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో ఇంజనీర్ల పాత్ర కీలకమన్నారు. విశ్వేశ్వరయ్య రూపొందించిన ఆటోమేటిక్ ఫ్లడ్‌గేట్లను ప్రస్తావిస్తూ.. నేటి విద్యార్థులు సృజనాత్మకత, నూతన సాంకేతికతను అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా ఉప వైద్యాధికారి డా.ఎన్.శ్రీనివాస్ రాయికల్,

**సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి )**

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ .శ్రీనివాస్ అన్నారు.. మంగళవారం వడ్డేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జ్వర పిడితులను గుర్తించి పరీక్షలు నిర్వహించాలని సూచించారు.. పారిశుద్ధ్యం, క్లోరినేషన్ కార్యక్రమాలపై పంచాయతీ సిబ్బందితో కలిసి పర్యవేక్షించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో వైద్యుధికారి డాక్టర్ సతీష్, సర్పంచ్ బండారి మానస సాయిరాజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

